


EVENING EDITION

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
శనివారం
19-04-2025
పేజీలు: 02


## ఐపీఎల్‌లో నేడు




## ఐపీఎల్ పాయింట్ల పట్టిక

| టీమ్ | మ్యాచ్‌లు | విన్ | లాస్ | పాయింట్స్ |
|---|---|---|---|---|
| ఢిల్లీ | 6 | 5 | 1 | 10 |
| పంజాబ్ | 7 | 5 | 2 | 10 |
| గుజరాత్ | 6 | 4 | 2 | 8 |
| ఆర్సీబీ | 7 | 4 | 3 | 8 |
| లక్నో | 7 | 4 | 3 | 8 |
| కొల్‌కత్తా | 7 | 3 | 4 | 6 |
| ముంబై | 7 | 3 | 4 | 6 |
| రాజస్తాన్ | 7 | 2 | 4 | 4 |
| సన్‌రైజర్స్ | 7 | 2 | 5 | 4 |
| చెన్నై | 7 | 2 | 5 | 4 |

ఆరెంజ్ క్యాప్ 288 ఐపీఎల్ అత్యధిక రన్స్

పర్పుల్ క్యాప్ 12 ఐపీఎల్ అత్యధిక వికెట్స్

# 22న ఇంటర్ ఫలితాలు




తెలంగాణలో విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ సిద్ధమైంది. ఈ నెల 22న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతుల మీదుగా ఫలితాలను విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డ్ తెలిపింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారు. నాంపల్లిలోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో 22న ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేస్తారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య సహా అధికారులు పాల్గొననున్నారు. ఇంటర్ ఫలితాలు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ tsbie.cgg.gov.in లేదా results.cgg.gov.in లో అందుబాటులో ఉంటాయి. ఫలితాలను మీరు టీవీ9 వెబ్‌సైట్ కూడా చెక్ చేసుకోవచ్చు. రిజల్ట్స్ వచ్చిన వెంటనే విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్ , పుట్టిన తేదీ ఎంటర్ చేసి ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.



## నంద్యాలలో కానిస్టేబుల్ ఫరూక్ హత్య

నంద్యాల జిల్లా పచ్చర్ల ఘాట్ సమీపంలో అక్టోపస్ కానిస్టేబుల్ ఫరూక్ మృతదేహం లభ్యం. మంగళగిరి ఆక్టోపస్ హెడ్ క్వార్టర్స్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోన్న ఫరూక్.ఈ వారంలో సెలవు మీద గుంటూరు నుంచి నంద్యాలకు వచ్చిన ఫరూక్.మూడు రోజుల సెలవు ముగిసినా ఇంటికి రాకపోవడంతో గుంటూరులో పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య.నంద్యాలకు చెందిన తల్లితో సహజీవనం, యువతితో ప్రేమ వ్యవహారం ఉన్నట్లు అనుమానాలు.ఫరూక్ హత్యలో తల్లి, కూతురితో అక్రమ సంబంధాలు కారణమని అనుమానం. కూతురు ప్రియుడితో కలిసి హత్య చేసిందా? లేదా తల్లి హత్య చేశారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు.



## లేటు వయసులో పెళ్లి చేసుకున్న బీజేపీ నేత దిలీప్ ఘోష్

బీజేపీ సీనియర్ నేత, ఆ పార్టీ పశ్చిమ బెంగాల్ మాజీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్(60) ఓ ఇంటివారయ్యారు. కోల్‌కతాకు దగ్గరలోని ఆయన నివాసంలో కుటుంబీకులు, దగ్గరి సన్నిహితుల సమక్షంలో అదే పార్టీకి చెందిన రింకూ మజుందార్(51)ను సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నారు. పెళ్లి అనంతరం కొత్తదంపతులు మీడియాతో మాట్లాడారు. తన తల్లి కోరిక మేరకే తాను ఈ వయసులో పెళ్లి చేసుకోవాల్సి వచ్చిందని దిలీప్ ఘోష్ వెల్లడించారు. రాజకీయ జీవితంపై వ్యక్తిగత జీవితం ఎలాంటి ప్రభావం చూపబోదన్నారు. దిలీప్ ఘోష్‌కు బెంగాల్ సీఎం మమతా బెనర్జీతో పాటు పలువురురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## హైదరాబాద్ హాఫీజ్ పేటలో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్ హాఫీజ్ పేటలో హైడ్రా కూల్చివేతలు. 17 ఎకరాల్లోని అక్రమ నిర్మాణాలు కూల్చివేత. మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కు చెందిన కార్యాలయం కూల్చివేత. రూ.2 వేల కోట్ల విలువైన భూ ఆక్రమణలను అడ్డుకున్న హైడ్రా. 2005లో ఈ భూమిని కొనుగోలు చేశామన్న వసంత కృష్ణప్రసాద్. ఈ ల్యాండ్ పై ఎలాంటి అభ్యంతరాలు లేవని రంగారెడ్డి కలెక్టర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు వెల్లడి. స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి భూమికి సంబంధించిన పత్రాలు సమర్పించామన్న వసంత. కానీ హైడ్రా అధికారులు తమ ఆఫీసు మొత్తాన్ని కూల్చేశారంటున్న టీడీపీ ఎమ్మెల్యే.


# కేసరి చాప్టర్ 2 రివ్యూ

బాలీవుడ్‌లో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ 'కేసరి'కి రెండో భాగంగా 'కేసరి చాప్టర్ 2' రూపొందించారు దర్శకుడు కరణ్ సింగ్ త్యాగి. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, ఆర్. మాధవన్, అనన్య పాండే ముఖ్య పాత్రల్లో నటించారు. నేడు థియేటర్లలో రిలీజ్ అయిన ఈ సినిమా ప్రేక్షకులను ఎంతమేర ఆకట్టుకుందో రివ్యూలో చూద్దాం. భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో చోటు చేసుకున్న జలియన్‌వాలా బాగ్ ఉదంతం నేపథ్యంలో ఈ సినిమా కథ నడుస్తుంది. విషాదాన్ని మిగిల్చిన జలియన్‌వాలా బాగ్ ఉదంతానికి ఒక వ్యక్తి మనస్తత్వమే కారణమా అనే కోణంలో ఈ సినిమాను రూపొందించారు. బ్రిటిష్ ప్రభుత్వంలో పనిచేసే అడ్వకేట్ శంకరన్ నాయర్(అక్షయ్ కుమార్) జలియన్‌వాలా బాగ్ ఉదంతానికి ముఖ్య కారణమైన జనరల్ డయ్యర్‌పై కేసు వేస్తాడు. ఆయనకు తోడుగా యువ అడ్వకేట్ దిల్‌రీత్ సింగ్(అనన్య పాండే) నిలుస్తుంది. బ్రిటిష్ తరఫు న్యాయవాది నెవిల్లే మెక్ కిన్లీ(ఆర్.మాధవన్) వాదిస్తాడు. ఈ క్రమంలో ఎలాంటి నిజాలను బయటపెట్టాలని శంకరన్ నాయర్ ప్రయత్నిస్తాడు..? ఈ ఉదంతానికి సంబంధించిన అసలు విషయాన్ని ఎలా రివీల్ చేశారు..? అనేది వెండితెరపై చూసి తెలుసుకోవాల్సిందే. హిస్టారికల్ అంశాలను మెయిన్ ప్లాట్‌గా ఎంచుకున్నప్పుడు కథలో ఎలాంటి తప్పటడుగులు వేయకుండా ఉండాలి. ఈ పాయింట్‌ను దర్శకుడు కరణ్ సింగ్ త్యాగి పర్ఫెక్ట్‌గా ఎగ్జిక్యూట్ చేశాడు. చరిత్రలో ఓ విషాదంగా నిలిచిన ఘటనను ఇలాంటి పాయింట్ ద్వారా కూడా చూపించవచ్చు అనే పాయింట్ అద్భుతంగా రక్తికట్టించారు. ఇక శంకరన్ నాయర్ పాత్రలో అక్షయ్ కుమార్ తన నటనతో సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాడని చెప్పాలి. బ్రిటిష్ వారు చేసిన దారుణ కాండను కోర్టు రూమ్ డ్రామాగా మలిచిన తీరు అద్భుతంగా చూపించారు. చరిత్రలోని కొన్ని కథలోని ప్రేక్షకులతో నేరుగా మాట్లాడుతున్నాయా.. అనే విధంగా దర్శకుడు రాసుకున్న కథ ఆకట్టుకుంది. అటు నటీనటుల పర్ఫార్మెన్స్ ఏమాత్రం బోర్ కొట్టించకుండా ఉండటం.. కథను రక్తి కట్టించేందుకు ఎంచుకున్న అంశాలు, వాటికి సంబంధించిన వాస్తవాలను రివీల్ చేసే విధానం ప్రేక్షకులను మెప్పిస్తాయి. చరిత్రకు సంబంధించిన ఓ విషాదకర ఘటనను ఇలా కోర్టు రూమ్ డ్రామాలో ప్రెజెంట్ చేసిన తీరు ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుందని చెప్పాలి. ఇలాంటి చక్కటి ఎగ్జిక్యూషన్‌లోనూ కొన్ని తప్పులు దొర్లాయి. ముఖ్యంగా కథను ఆరంభించిన తీరు చాలా స్లోగా అనిపిస్తుంది. ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్లడానికి దర్శకుడు సమయం తీసుకున్నాడు. మాధవన్ లాంటి వెర్సటైల్ యాక్టర్‌కు ఇంకాస్త ప్రాధాన్యత ఇస్తే బావుండేది అనిపిస్తుంది. ఆయన పాత్ర ఆకట్టుకున్నా, ప్రీ-క్లైమాక్స్, క్లైమాక్స్‌లో సైలెంట్ చేశారనే భావన కలుగుతుంది. క్లైమాక్స్‌ను మరికొంత ఆసక్తికరంగా ముగించాల్సింది అనిపిస్తుంది. దర్శకుడు కరణ్ సింగ్ త్యాగి ఎంచుకున్న పాయింట్ పాతదే అయినా, దాన్ని ఎంగేజింగ్ కథగా మలిచిన తీరు చక్కగా వర్కవుట్ అయ్యింది. కోర్టు రూమ్ డ్రామాకి హిస్టారికల్ కాన్సెప్ట్‌ను జోడించి, ఆయన కథను ముందుకు తీసుకెళ్లిన తీరు బాగుంది. ఇక ఈ సినిమాలోని సీన్స్‌ను మరింత ఆసక్తికరంగా మార్చింది బీజీఎం. సాష్వత్ సచ్‌దేవ్ అందించిన సంగీతం సినిమాకు ప్లస్ అయ్యింది. సినిమాటోగ్రఫీ వర్క్ కూడా బాగుంది. ఎడిటింగ్ వర్క్ కాస్త మెరుగ్గా ఉండాల్సింది. నిర్మాణ విలువలు బాగున్నాయి. ఓవరాల్‌గా చూస్తే.. 'కేసరి చాప్టర్ 2' హిస్టారికల్ అంశాన్ని టచ్ చేస్తూనే కోర్టు రూమ్ డ్రామాగా తెరకెక్కిన తీరు ఆకట్టుకుంటుంది. వాస్తవాలను ఇలా కూడా వ్యక్తపరచవచ్చు అనే దర్శకుడి ఆలోచనను మెచ్చుకోవాల్సిందే. అక్షయ్ కుమార్, మాధవన్ తమ పర్ఫార్మెన్స్‌లతో కథను రక్తి కట్టించారు. కొన్ని సీన్స్ స్లోగా అనిపించినా.. కథలో బలం ఉండటంతో ప్రేక్షకులకు పెద్దగా బోర్ కొట్టదు. కోర్టు రూమ్ డ్రామాలను ఇష్టపడేవారు ఈ సినిమాను చూడవచ్చు.




## గుడ్ న్యూస్ చెప్పి పుకార్లకి ఫులిస్టాప్ పెట్టేశారు

బుల్లితెర, వెండితెర అని లేదు.ఈ మధ్య కాలంలో విడాకుల వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి. మంచిగా ఉన్న జంటలని కూడా కొందరు విడదీస్తున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారు. అయితే బుల్లితెరపై క్రేజీ జంటగా గుర్తింపు తెచ్చుకొని అందరి మన్ననలు పొందారు అమర్ దీప్, తేజస్విని. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరానికి చెందిన తేజస్విని తెలుగులోకి కోయిలమ్మ సీరియల్ ద్వారా తెలుగు బుల్లితెర ఆడియెన్స్ ను పలకరించింది. కన్నడలోనే కాకుండా తెలుగు, తమిళం టెలివిజన్ సీరియల్స్ లో నటించి మెప్పించింది. తేజస్విని గౌడ నటుడు, బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 రన్నరప్ అమర్ దీప్ ను మూడేళ్ల కిందట వివాహం చేసుకుంది. అయితే అప్పటి నుండి వీరిద్దరు విడిపోతారంటూ ప్రచారం జరుగుతుండగా, తేజస్వి వీటికి చెక్ పెట్టింది. మేము విడిపోతున్నామని వస్తున్న వార్తలు అవాస్తవమని చెప్పుకొచ్చింది. భార్యభర్త అన్నాక గొడవలు సహజమన్నారు. అంతమాత్రానా ఎవరూ విడిపోరని.. అమర్ తనను ఎంతగానో ప్రేమిస్తున్నాడని.. తన కన్నా నేనే ఎక్కువగా ప్రేమిస్తున్నాను అని తెలిపింది. మేం ఇద్దరం హాయిగా సంతోషంగా ఉన్నామని ,ఇలాంటి రూమర్లను నమ్మొద్దని అభిమానులకు సూచించింది. ఇక త్వరలోనే పండంటి బిడ్డకు కూడా జన్మనివ్వబోతున్నట్టు కూడా గుడ్ న్యూస్ చెప్పింది. . అమర్‌కి అయితే అమ్మాయే కావాలట. నాకు ముందు నుంచి అమ్మాయే కావాలని ఉంది' అని చెప్పింది తేజస్విని.



## మోటార్లను వాడుతున్న వారిపై ఎండీ అశోక్ రెడ్డి ఆగ్రహం

జలమండలి సరఫరా చేసే నీటిని అక్రమంగా మోటార్లతో తోడుతున్న వారిపై జలమండలి చేపట్టిన డ్రైవ్ పై ఎండీ అశోక్ రెడ్డి దృష్టి సారించారు. మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ ప్రారంభించిన రెండో రోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ - 6, ఎస్ ఆర్ నగర్ లోని మధురానగర్ పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. రోజు ఎస్ ఆర్ నగర్, మధురానగర్ లో ముఖ్యంగా హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతంలో లో-ప్రెషర్ తలెత్తుతున్న ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. కొందమంది వినియోగదారుల ఇండ్లలో అక్రమంగా మోటార్లు వినియోగిస్తూ పట్టుబడగా వారి మోటార్లను సీజ్ చేసి పెనాల్టీ విధించారు. ఈ నేపథ్యంలో ఎండీ అశోక్ రెడ్డి ఓ హాస్టల్ ప్రాంగణంలోకి వెళ్ళగా.. ఆ యజమాని తన నల్లాకు వ్యవసానికి వినియోగించే 2 హెచ్ పి మోటర్ తో నీటిని తోడడంతో యజమానిపై ఆగ్రహం వెలిబుచ్చారు. పది ఇళ్లకు సరిపడా నీటిని



నువ్వు ఒక్కడే వాడితే మిగతా వాళ్ళు ఏమైపోవాలి ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పు చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆ హాస్టల్ కు నెలవరకు నీటిని నిలిపివేసి, ట్యాంకర్ సైతం బుక్ చెయ్యకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇదే ప్రాంతంలో మరో భవనానికి సైతం వ్యవసాయ మోటార్ వాడుతూ పట్టుపడగా కనెక్షన్ తొలగించి, నెలవరకు ట్యాంకర్ కూడా సరఫరా నిలిపివేయమని ఎండీ అధికారులకు సూచించారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

## ట్రంప్ టారిఫ్‌లతో అగాథంలోకి అమెరికా..

# రిజర్వ్ బ్యాంక్ సంచలన వ్యాఖ్యలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో ప్రారంభించిన వాణిజ్య యుద్ధం ప్రభావాలు అనేక పరిశ్రమలపై పడుతున్నాయి. చైనా రేర్ ఎర్త్ మెటల్స్‌ను నిలిపివేయడంతో అనేక పరిశ్రమలు ఇబ్బందులు పడుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరొమ్ పావెల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ పరిపాలనలో తీసుకున్న విధాన మార్పుల కారణంగా అమెరికన్ ఫెడ్ రిజర్వ్ అగాథంలో కూరుకుపోతుందని పావెల్ హెచ్చరించారు. ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చికాగోలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో పావెల్ మాట్లాడుతూ.. ట్రంప్ యంత్రాంగం ప్రకటించిన సుంకాల పెంపు అంచనా వేసిన దానికంటే గణనీయ ప్రభావం ఉందని పావెల్ చెప్పారు. ఈ విధానాల చుట్టూ నెలకొన్న అనిశ్చితి దీర్ఘకాలిక ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుందని ఆయన హెచ్చరించారు. 'ఇవి మౌలిక విధాన మార్పులు... వీటిని ఎలా పరిశీలించాలో అనే ఆధునిక అనుభవం మనకు లేదు' అని పావెల్ అన్నారు. ఉద్యోగావకాశాల ప్రోత్సాహం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం ఫెడ్ బాధ్యతలు. అయితే ట్రంప్ టారిఫ్ విధానం ఈ రెండు లక్ష్యాలకు సైతం ముప్పు తీసుకొస్తుందని పావెల్ హెచ్చరించారు. తాజా డేటా ప్రకారం అమెరికా ఆర్థికవ్యవస్థ స్థిరంగా ఉన్నప్పటికీ, కొంత మందగమనం కనిపిస్తోందని ఆయన తెలిపారు. 'ఆర్థిక వ్యవస్థ మందగమనం కనిపిస్తోంది.. అయితే టారిఫ్‌లు తలెత్తిన తర్వాత ప్రజలే వాటిని కొంతమేర భరించాల్సిన పరిస్థితి వస్తుంది కాబట్టి ద్రవ్యోల్బణం పెరగొచ్చు' అని పావెల్ అభిప్రాయపడ్డారు. అనిశ్చితి నేపథ్యంలో మార్కెట్లలో కనిపిస్తున్న అస్థిరతను కూడా పావెల్ ప్రస్తావించారు.

**ట్రేడ్ వార్.. స్టాక్స్‌పై దెబ్బ**


వాణిజ్య యుద్ధం కారణంగా తలెత్తిన అస్థిరత వాల్ స్ట్రీట్‌లో స్పష్టంగా కనిపించింది. నాస్డాక్ ఒక దశలో 4%కి పైగా పడిపోయింది. ఎస్ అండ్ పీ 3%కిపైగా, డౌ జోన్స్ 2%కి పైగా పడిపోయాయి. నెవిడా స్టాక్స్ దారుణంగా పతనమయ్యాయి. ఏఖంగా 10 శాతానికిపైగా పడిపోయింది. చైనా మీద విధించిన ప్రతీకార సుంకాలు కారణంగా అధిక వ్యయాలు వచ్చాయని కంపెనీ తెలిపింది.

**ట్రంప్ ముందుకు**

ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం ఆందోనలను కొట్టిపారేస్తూ తన నిర్ణయాలను సమర్థించుకుంటూ అధ్యక్షుడు ట్రంప్ మాత్రం ధైర్యంగా ఉన్నారు. జపాన్‌తో జరిగిన చర్చలపై "Big Progress!" అని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. వివిధ దేశాలతో వేర్వేరు ఒప్పందాలు కుదుర్చుకోవాలన్న లక్ష్యంతో సుంకాలను ఆయుధంగా వాడుతున్న ట్రంప్.. ఇవి అమెరికా ఉత్పత్తులకు ఎదురులేని అవకాశాలు కల్పిస్తాయని ఆశిస్తున్నారు. అదే సమయంలో గ్లోబల్ తయారీ వ్యవస్థను అమెరికా వైపునకు మళ్లించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**టారిఫ్ యుద్ధంలో ఎవరూ విజేతలు కారు.. చైనా వార్నింగ్**


వాణిజ్య భాగస్వామ్య దేశాలకు ట్రంప్ 10% టారిఫ్ విధించినప్పటికీ, చైనా ఉత్పత్తులపై 145% వరకు సుంకాలు విధించారు. దీని ప్రతిస్పందనగా చైనా అమెరికా ఉత్పత్తులపై 125% సుంకాలు విధించింది. దీంతో ట్రంప్ మరింత రెచ్చిపోయి దానిని 245 శాతానికి పెంచారు. ఈ చర్యలపై చైనా తీవ్రంగా స్పందించింది. 'అమెరికా నిజంగా సమస్యను చర్చల ద్వారా పరిష్కరించాలనుకుంటే, ఒత్తిడి తేవడం, బెదిరింపులు మానుకోవాలి. సమానత, గౌరవం, పరస్పర లాభం ఆధారంగా చర్చలు జరపాలి" అని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియన్ వ్యాఖ్యానించారు. 'టారిఫ్ యుద్ధం లేదా ట్రేడ్ వార్‌లో గెలుపెవరికీ ఉండదు.. అయినా చైనా యుద్ధం కోరుకోవడం లేదు, కానీ భయపడబోదు' అని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, చైనా తన తొలి త్రైమాసికంలో అంచనాలకు మించి మెరుగైన వృద్ధిని సాధించినట్లు తెలిపింది. మొత్తం 5.4% వృద్ధి సాధించినట్టు తెలిపింది. ట్రంప్ సుంకాల అమలుకు ముందు ఎగుమతులు వేగంగా పూర్తిచేయాలన్న ఉద్దేశంతో తయారీదారులు ఉత్పత్తులను ఎగుమతి చేసినట్టు విశ్లేషిస్తున్నారు.



## అఫ్ఘానిస్థాన్‌లో మరోసారి భూకంపం..

# భారత్‌లోనూ ప్రకంపనలు

అఫ్ఘానిస్థాన్‌లో మరోసారి భూకంపం సంభవించింది. శనివారం మధ్యాహ్నం 12:17 గంటల సమయంలో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.8గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. అఫ్ఘానిస్థాన్ — తజికిస్థాన్ సరిహద్దుల్లో భూమికి 130 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. ఈ భూ ప్రకంపనలతో భవనాలు ఊగిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ప్రకంపనల ధాటికి భారత్‌లోనూ భూమి కంపించింది. కశ్మీర్, ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. కాగా, అఫ్ఘాన్‌లో వచ్చిన భూకంపానికి సంబంధించిన ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మరోవైపు అఫ్ఘానిస్థాన్‌లో మూడు రోజుల వ్యవధిలోనే భూమి కంపించడం ఇది రెండోసారి. ఈనెల 16వ తేదీన కూడా అక్కడ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రతతో బుధవారం తెల్లవారుజామున భూమి కంపించింది. బాగ్లాన్ నగరానికి 164 కిలోమీటర్ల దూరంలో 121 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఇప్పుడు అదే తీవ్రతతో మరోసారి భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.



## డ్రగ్స్ రైడ్.. విచారణకు

# హాజరైన మలయాళం నటుడు



దసరా, డాకు మాహారాజ్ సినిమాల ఫేం.. మలయాళం నటుడు షైన్ టామ్ చాకో తాజాగా పోలీసుల ముందు విచారణకు హాజరయ్యాడు. ఈ రోజు ఉదయం 10 గంటల సమయంలో షైన్ టామ్ చాకో తన న్యాయవాదితో కలిసి ఎర్నాకుళం నార్త్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఇటీవల ఒక హోటల్‌పై డ్రగ్స్ రైడ్ జరిగిన సమయంలో షైన్ టామ్ చాకో అక్కడి నుంచి పరారైనట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై పోలీసులు ఆయన్ని ప్రశ్నించనున్నారు. అలాగే, డ్రగ్స్ వినియోగం గురించి కూడా ఆయన ప్రశ్నలు ఎదుర్కొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. కొచ్చిలోని ఒక హోటల్‌లో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న సమాచారంతో జిల్లా యాంటీ-నార్కోటిక్ స్పెషల్ యాక్షన్ ఫోర్స్ బృందం గత బుధవారం ఉదయం 11 గంటల సమయంలో రైడ్ చేసింది. అయితే, పోలీసులు రాకముందే ఆ హోటల్లో ఉన్న నటుడు షైన్ టామ్ చాకో హోటల్ నుంచి పారిపోయాడు. మూడో అంతస్తులో ఉన్న షైన్, కిటికీ ద్వారా రెండో అంతస్తుకు దూకి, అక్కడి నుంచి మెట్ల మార్గంలో పరారైనట్లు సీసీటీవి ఫుటేజ్ ద్వారా తెలిసిందని పోలీసులు వెల్లడించారు. అయితే ఇదే రైడ్ విషయంలో షైన్ టామ్ చాకోని పోలీసులు విచారించబోతున్నట్లు తెలుస్తుంది.



## నటుడు అజిత్‌కు మళ్లీ కారు ప్రమాదం

తమిళ నటుడు అజిత్ మరోసారి కారు ప్రమాదానికి గురయ్యారు. బెల్జియంలోని సర్క్యూట్ డి స్పా-ఫ్రాంకోర్చాంప్స్ రేస్‌లో ఆయన పాల్గొన్నారు. అయితే, రేస్ సమయంలో నియంత్రణ కోల్పోవడంతో ఆయన నడిపిన కారు ట్రాక్ నుంచి పక్కకు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో అజిత్ సురక్షితంగా బయటపడ్డారు. కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఇంతకుముందు కూడా అజిత్ రెండు సార్లు కారు ప్రమాదానికి గురయ్యాడు. అయితే అప్పుడు కూడా అజిత్‌కు ఎలాంటి గాయలు కాకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ఇటీవల గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు అజిత్. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలై రూ.200 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. సిమ్రాన్, త్రిష కృష్ణన్ ఇందులో కథానాయికలుగా నటించారు.






## జేఈఈ మెయిన్ ఫలితాలు విడుదల

జేఈఈ మెయిన్ సెషన్ 2 ఫలితాలు విడుదల అయ్యాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) తాజాగా ఫలితాలను విడుదల చేసింది. శుక్రవారం మధ్యాహ్నం ఫైనల్ 'కీ' విడుదల చేసిన ఎన్‌టీఏ తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను రిలీజ్ చేసింది. 24 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. రిజల్ట్స్ తెలుసుకునేందుకు https://examinationservices.nic.in/resultservices/JEEMAIN2025S2P1/Login ఇక్కడ క్లిక్ చేయండి.

## OMVYలో మహిళలకు రూ.25 లక్షల లోన్

వ్యాపారం చేయాలనుకునే మహిళలకు ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ 'ఓరియెంట్ మహిళా వికాస్ యోజన' అమలు చేస్తోంది. ఎటువంటి పూచీకత్తు లేకుండానే రూ.25 లక్షల వరకు లోన్ ఇస్తారు. వడ్డీ రేటు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉంటుంది. ఏడేళ్లలోపు ఈ రుణాన్ని చెల్లించాలి. అయితే వ్యాపారంలో మహిళలు 51 శాతం వాటా కలిగి ఉండాలి. ఆసక్తి, అర్హత ఉన్న మహిళలు ఓరియెంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్‌ను సంప్రదించవచ్చు.



## హాట్ లుక్‌లో.. నేహా శెట్టి

ప్రెజెంట్ టాలీవుడ్ సినిమా దగ్గర కొత్త హీరోయిన్స్ కి అసలు ఎలాంటి కరువు లేదు. ఎప్పటికప్పుడు కొత్త సరుకు టాలీవుడ్ లో ఎంటర్ అవుతూనే వస్తుంది. మరి ఇదొక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుండగా ఇలా ప్రస్తుతం టాలీవుడ్ లో పలువురు యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్స్ కూడా చాలా మంది ఉన్నారు. షోతో ఆడియెన్స్ ని పిచ్చెక్కించే హాట్ భామలు కొందరు ఉన్నప్పటికీ వారికి అనుకున్న రేంజ్ లో అవకాశాలు రావడం లేదనే చెప్పాలి. మరి ఇలాంటి సెన్సేషనల్ హాట్ బ్యూటీస్ లో తన కెరీర్ స్టార్టింగ్ లోనే ఓ రేంజ్ గ్లామర్ ని చూపించి కుర్రకారుని కట్టి పడేసిన నేహా శెట్టి కూడా ఒకామె అని చెప్పాలి. నేహా టాలీవుడ్ లోకి ఎంతోమంది గ్లామరస్ హీరోయిన్స్ ని టాలీవుడ్ కి పరిచయం చేసిన దర్శకుడు పూరి జగన్నాథ్ నుంచే తన చేసిన "మెహబూబా" సినిమాతో ఆమె లాంచ్ అయ్యింది.